పత్రికాప్రకటన కాకినాడ, మే 8, 2018.

జిల్లాలో తుఫాన్ల పట్ల అప్రమత్తంగా వుండాలి
వివిధ శాఖల సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు అవసరం
విపత్తుల నివారణ కమిటీ సమావేశంలో జాయింట్ కలక్టరు- ఎ.మల్లిఖార్జున.

- - -

జిల్లాలో సాధారణంగా మే, జూన్, జూలై నెలల్లో వచ్చే తుఫాన్ల పట్ల వివిధ శాఖలు అప్రమత్తంగా ఉండి ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరుగకుండ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జాయింట్ కలక్టరు ఎ.మల్లిఖార్జున సూచించారు. మంగళవారం నాడు కలక్టరేట్ విధాన గౌతమీ హాలులో జిల్లా విపత్తుల నివారణ కమిటీ సమావేశంలో జాయింట్ కలక్టరు మాట్లాడుతూ తుఫానులపై వాతావరణ పరిశోధన కేంద్రం మరియు రియల్ టైమ్ గవర్నన్స్ శాఖ ద్వారా వచ్చే హెచ్చరికలను పరిగణనలోనికి తీసుకొని అప్రమత్తం కావాలన్నారు. జిల్లాలోని తుఫాను ప్రభావితం కాబడే మండలాలకు ప్రత్యేక అధికారులను కూడా నియమించడము జరుగుతుందని, తుఫాన్ మొదటి హెచ్చరిక జారీ చేసిన వెంటనే ఈ అధికారులు మరియు సంబంధితశాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకొనే విధంగా సిద్దం కావాలన్నారు. తుఫాన్ ప్రభావితం కాబడే మండలాల్లో రెండు నెలలకు సరిపడ నిత్యవసర వస్తువులు ముందుగా సిద్దం చేసుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో చేపట్టవల్సిన చర్యలపై కేంద్ర ప్రభుత్వం నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఏక్ట్ ను తీసుకొంచిందని దీని ప్రకారం ఆయా శాఖలు అవసరమైన సామాగ్రితో సిద్దంగా ఉండాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అవసరమైన సిబ్బంది, మందులు సిద్దం చేయాలని అన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ అంతరాయంలేకుండ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జలవనరులశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వున్న 64 అవుట్ పాల్ స్లూయిస్ లు పనిచేసే విధంగా ఉండటంతో పాటు 45ఫ్లడ్ స్టోర్స్‌ల్లో అవసరమైన సామాగ్రి సిద్ధం చేయాలన్నారు. ఆర్ అండ్ బి మరియు అగ్నిమాపక శాఖల ఆధ్వర్యంలో జెసిబిలు, వుడ్ కట్టర్లు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయితీలు, మున్సిపాల్టీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ద్వారా డ్రయిన్లు శుభ్రపరచి నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. జిల్లా పంచాయితీ ఆధ్వర్యంలో జిల్లా అంతట ఒక రోజు ప్రత్యేక పారిశుద్యకార్య క్రమాలు అమలు చేయాలన్నారు. తుఫాన్ సమయంలో సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులకు హెచ్చరికలు చేయడం ద్వారా మరియు కోస్ట్ గార్డు సహాకారంతో రక్షణ ,సహాయ కార్యక్రమాలు చేపట్టాలని జె.సి సూచించారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో బలహీనంగా ఉన్న బ్రిడ్జిలను గుర్తించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా మంచి నీటి సరఫరాకు అంతరాయం లేకుండ జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని జె.సి సూచించారు. అదే విధంగా వ్యవసాయశాఖ, మరియు పశుసంవర్ధకశాఖలు రైతులను అప్రమత్తంగా చేయడం, పశు సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తుఫాన్లను ఎదుర్కొనడానికి మండల స్థాయిలో కార్యచరణ ప్రణాళికలు రూపొందించుకొనడంతో పాటు అందుబాటులో వున్న వనరులపై జాబితాలను తయారు చేయాలన్నారు. తుఫాను సమయాల్లో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి రక్షణ సహాయ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తుఫాన్లులు పిడుగుపాటు మూలంగా సంభవించేమరణాలపై నివేదికలు సకాలంలో సమర్పించి నష్టపరిహారం చెల్లించే చర్యలు కూడా చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో రాజమహేంద్రవరం, రంపచోడవరం సబ్ కలక్టర్లు, సాయికాంత్ వర్మ, వి.వినోద్ కుమార్, డిఆర్ఓ ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి, ఆర్ డిఓలు వివిధ శాఖల జిల్లా అధికారులు, తాహసిల్థార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)